ప్రత్యక్ష

# సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267

## విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 004 ఆదివారం 05-07-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

## 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం.. సీఎం రేవంత్‌రెడ్డి భావోద్వేగ పోస్ట్..

(హైదరాబాద్)

ఇరవై ఏళ్ల రాజకీయ ప్రస్థానం తన జీవితంలో ప్రత్యేక అధ్యాయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తన రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం గురించి ఎక్స్‌లో భావోద్వేగ పోస్ట్ చేశారు. ఈ 20వసంతాల ప్రయాణం ఎన్నో విజయాలు, మరెన్నో సవాళ్లు... ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం.. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలతోనే తన అనుబంధాన్ని కొనసాగించినట్లు తెలిపారు. మిడ్జిల్‌లో సాధారణ రాజకీయ కార్యకర్తగా ప్రారంభమైన తన ప్రయాణం, ఇవాళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ప్రజల గుండెల్లో 'రేవంతన్న'గా నిలిచే స్థాయికి చేరడం వెనుక ప్రజల విశ్వాసమే కారణమని సీఎం పేర్కొన్నారు.



లక్షల అక్షరాలతో రాసినా... కోట్ల పదాలతో చెప్పినా... ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం ఒక మధుర జ్ఞాపకమని పేర్కొన్న రేవంత్ రెడ్డి... ప్రతి సందర్భంలో, ప్రతి సంఘటనలో, ప్రతి సంఘర్షణలో తనతో కలిసి నడిచిన ప్రజలు, కార్యకర్తలు, ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణంలో శ్రామికుడిగా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సేవకుడిగా తన బాధ్యతను నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా...'రేవంతన్న'గా ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటానని భావోద్వేగంగా పేర్కొన్నారు.

## అప్పుల పేరిట కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామా..

### రెండు పార్టీలపై బండి సంజయ్ ఫైర్




(రాజన్న సిరిసిల్ల)

రాష్ట్రంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అప్పులు, అవినీతి, అక్రమాలు తప్ప చేసిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. తెలంగాణలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పని వెనుక కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రానికి చేసింది శూన్యమని విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని, ఏకంగా రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలపై తీవ్ర భారం మోపారని మండిపడ్డారు. ఇలాంటి నిర్లక్ష్యపు పాలన వల్ల తెలంగాణ భవిష్యత్తులో శ్రీలంక, పాకిస్తాన్ దేశాల తరహాలో ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అప్పుల ఊబి నుండీ రాష్ట్రం బయటపడాలంటే తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**కేంద్ర నిధుల మళ్లింపు..** గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా కేటాయిస్తుంటే, ఇక్కడి పాలకులు ఆ నిధులను పంచాయతీ ఉద్యోగుల జీతాల కోసం డైవర్ట్ చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు..

కేంద్ర పథకాలపై కోర్టులకు వెళ్లడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "వీబీజీ రామ్ జీ పథకంతో పనిదినాలు పెంచి, శాశ్వత ఆస్తులను సృష్టించడం తప్పా? దీనిపై కోర్టుకు వెళ్లడం ఏంది?" అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే ఈర్ష్యతోనే ప్రతిపక్షాలు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయని, మోడీ సంక్షేమ ఫలాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## కవిత కొత్తపార్టీకి ఈసీ షాక్..

### టీఆర్ఎస్ పేరు మార్చాలని ఆదేశాలు..

(హైదరాబాద్)

కల్వకుంట్ల కవిత స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. కవిత కొత్త పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రక్షణ సేన పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లు సమర్పించాలని ఆదేశించింది. లేని పక్షంలో దరఖాస్తును మూసివేస్తామని హెచ్చరించింది. టీఆర్ఎస్ పేరును కొనసాగించేందుకు వీల్లేదంటూ కవితకు ఈసీ లేఖ రాసింది.







పేరు వివాదంతో కవిత కొత్త పార్టీ రిజిస్ట్రేషన్‌కు తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో కొత్త పేర్లతో దరఖాస్తును సవరించాలని ఈసీ సూచించింది. ఈసీ లేఖపై కవిత స్పందించారు. తమకు అధికారికంగా ఈసీ నుంచి వచ్చిన రెండు అభ్యంతరాలకు సమాధానం ఇచ్చామని తెలిపారు. అయితే కొత్త పేర్లు ఇచ్చేది లేదని.. న్యాయపోరాటానికే సిద్ధమని కవిత స్పష్టం చేశారు.

## బలోచిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..

### 30 మంది పాక్ భద్రతా సిబ్బంది మృతి..

(ఢిల్లీ)

బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్‌కు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. తాజాగా బలోచిస్థాన్‌లోని జివానీలో గల పాకిస్థాన్ కోస్ట్ గార్డ్ శిబిరంపై ఆత్మాహుతి దాడి జరిపినట్లు ప్రకటించింది. ఈ ఘటనలో 30 మంది పాక్ జవాన్లు మరణించినట్లు పేర్కొంది. తమ ఫైటర్స్ శిబిరంలోకి చొరబడి, ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారని బీఎల్ఏ ప్రతినిధి మీడియాకు తెలిపారు. అయితే ఈ దాడి, మృతులకు సంబంధించి పాకిస్థాన్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. తమకు స్వయంప్రతిపత్తి కల్పించాలని, తమ ప్రాంతంలోని సహజవనరులపై తమకే నియంత్రణ ఉండాలని బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాద గ్రూపు బీఎల్ఏ దశాబ్దాలుగా డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో తరచూ సైనిక, పారామిలిటరీ, ఇతర ప్రభుత్వ సంస్థలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతోంది. దీనిని పాకిస్థాన్ ఉగ్రవాదసంస్థగా ప్రకటించింది.



## ధర్మపురి క్షేత్ర మహా వైభవం.. తరతరాల వైదిక సంప్రదాయాల వైజ్ఞానిక పీఠం

### ధర్మపురి వేదనాదం.. లోకకల్యాణ మోదం..

(రామ కిష్టయ్య సంగన భట్ల, ధర్మపురి)

గోదావరి నదీ తీరాన, ప్రకృతి రమణీయత నడుమ వెలిసిన జగత్ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి కేవలం ఒక భౌతిక ఆరాధనా కేంద్రం మాత్రమే కాదు; అది సనాతన వేద సంస్కృతికి, ఆగమశాస్త్ర విధానాలకు, పౌరాణిక ఆచారాలకు సజీవ ప్రతీకగా నిలిచిన ఒక మహా వైజ్ఞానిక పీఠం. తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో తన ప్రతిబింబాన్ని చూసుకుంటున్నదా అన్నట్టు నదీ తీరాన వెలసిన ప్రవహించే గోదావరి పవిత్ర జలాల సాక్షిగా శతాబ్దాలుగా విరాజిల్లుతున్న ఈ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం, భారతీయ ఆధ్యాత్మిక చైతన్యాన్ని దిక్కులన్నింటికీ ప్రసరింప జేస్తోంది. ఈ క్షేత్రానికి ఉన్న అనేక విశిష్టతలలో అత్యంత అరుదైనది, శతాబ్దాల చరిత్ర కలిగినది ఇక్కడి వైదిక ఆశీర్వచనాల పరంపర.

చరిత్ర పుటలను తిరగేస్తే, శాతవాహనుల కాలం నుండి కాకతీయులు, విజయనగర చక్రవర్తులు, ఆ తదుపరి కాలంలో ఈ ప్రాంతాన్ని పాలించిన స్థానిక జమీందారుల వరకు అందరూ ధర్మపురి వైదిక వైభవానికి దాసోహమన్నారు. నాటి రాజులు, మహారాజులు మొదలుకొని నేటి ఆధునిక ప్రజాస్వామ్యంలో దేశ సర్వోన్నత పదవులను అధిష్టించిన రాష్ట్రపతులు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, న్యాయమూర్తులు మరియు ఉన్నతాధికారుల వరకు ఎవ్వరు ఈ క్షేత్రాన్ని దర్శించినా, ఇక్కడి వేదపండితులు సామూహికంగా వేదమంత్రాల ఘోషతో ఆశీర్వచనం చేయడం వందల ఏళ్లుగా నిలిచిన ఆధ్యాత్మిక వారసత్వానికి అద్దం పడుతోంది. ధర్మపురిలో నివసించే బ్రాహ్మణ కుటుంబాలలో నూటికి డెబ్బై శాతం కంటే ఎక్కువ కుటుంబాలు తరతరాలుగా వేదాధ్యయనాన్ని, శ్రౌతస్మార్త కర్మలను తమ జీవన విధానంగా మలచుకోవడం వల్లే ఈ క్షేత్రం నిరంతర వేదధ్వనులతో మారుమోగుతోంది.

భారతీయ సనాతన సంస్కృతిలో వేదాలు అపౌరుషేయాలు, అంటే మానవ నిర్మితం కాని పరమ సత్యాలు. ఈ వేదమంత్రాల ద్వారా కేవలం ఒక వ్యక్తిగత స్వార్థాన్ని కాకుండా, సమష్టి లోకక్షేమాన్ని ఆకాంక్షించడం అనాదిగా వస్తున్న ఆచారం. ధర్మపురి క్షేత్రంలో జరిగే ఆశీర్వచన విశిష్టతను గమనిస్తే, ఇక్కడ పఠించే ప్రతి మంత్రం వెనుక సమాజ హితం దాగి ఉంటుంది. ఆలయానికి వచ్చే విశిష్ట అతిథులకు లేదా సామాన్య భక్తులకు వేదపండితులు సమష్టిగా కూర్చుని ఆశీర్వదించేటప్పుడు ఋగ్వేదంలోని సౌరసూక్తం, యజుర్వేదంలోని నమక చమకాలు, సామవేద గానం, అథర్వవేదంలోని శాంతి మంత్రాలను లయబద్ధంగా పఠించే సాంప్రదాయం అనాదిగా కొనసాగింది. ముఖ్యంగా ఆయుష్యసూక్తం, స్వస్తివాచనాలు చదువుతున్నప్పుడు ఆ ధ్వని తరంగాలు గోదావరి తీరమంతటా వ్యాపించి భక్తులలో ఒక అపూర్వమైన మానసిక ప్రశాంతతను, ఆధ్యాత్మిక ఉద్వేగాన్ని కలిగిస్తాయి. ధర్మపురిలో ఈ ఆశీర్వచనం కేవలం ఒక ఔపచారిక ప్రక్రియ కాదు; అది సకల జనుల ఆయురారోగ్యాలను, దేశ రక్షణను, సకాలంలో వర్షాలు కురిసి ధాన్య సమృద్ధి కలగాలని కోరే విశ్వజనీన ప్రార్థన. "స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేణ మహీం మహీశాః" మరియు "లోకాః సమస్తాః సుఖినో భవంతు" అనే మహోన్నత భావనలు ప్రతి ఆశీర్వచన మంత్రంలోనూ అంతర్లీనంగా ధ్వనిస్తూ, సమాజ శ్రేయస్సే పరమావధిగా సాగుతాయి.

ఈ క్షేత్రంలోని వైదిక ఆశీర్వచనాల వెనుక ఉన్న పండితుల క్రమశిక్షణ, నియమ నిష్ఠలు అత్యంత అసమానమైనవి. ఉదయాన్నే గోదావరి నదిలో పవిత్ర స్నానమాచరించి, సాంప్రదాయ పంచెకట్టు, ఉత్తరీయం ధరించి, నొసట విభూతి లేదా నామాలు దిద్ది, శిఖతో యజ్ఞోపవీతాన్ని సంస్కరించుకుని పండితులు ఆలయ మండపంలో ఆశీర్వచనానికి సిద్ధమయ్యే అపురూప అసమాన సన్నివేశాలు ధర్మపురికి మాత్రమే సొంతం. వేదస్వరాలలో ఉదాత్త, అనుదాత్త, స్వరిత అనే నియమాలను పాటిస్తూ, ఒక అక్షరం లేదా ఒక చిన్న పొల్లు శబ్దం కూడా మారకుండా గురు ముఖతః నేర్చుకున్న ఖచ్చితత్వంతో మంత్రోచ్చారణ చేయడం ఇక్కడి పండితుల ప్రత్యేకత.



ఒక్కొక్కప్పుడు ఆలయ బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవాలు, పవిత్రోత్సవాలు, నరసింహ జయంతి మరియు వైకుంఠ ఏకాదశి వంటి మహా పర్వదినాలలో యాభై నుండి వంద మంది వేదపండితులు ఏకకాలంలో ఒకే స్వరంతో మంత్రాలను ఘోషిస్తున్నప్పుడు ఆ దృశ్యం అపురూపంగా, ఆ నాదం అద్భుతంగా ఉండేది. ఏటా మార్చి, ఏప్రిల్ నెలల్లో జరిగే బ్రహ్మోత్సవాల సమయంలో మరియు ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాల తరుణంలో లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఈ వేదఘోష ఒక దివ్యానుభూతిని ప్రసాదిస్తుంది. గణాంకాల ప్రకారం, సాధారణ రోజుల్లో ప్రతిరోజూ వేలాది మంది, పర్వదినాల్లో లక్షకు పైగా భక్తులు సందర్శించే ఈ క్షేత్రంలో, వేదమంత్రాల శ్రవణం కోసమే గంటల తరబడి నిరీక్షించే భక్తులు ఎందరో ఉన్నారు.

ధర్మపురి క్షేత్రం ఇంతటి వైదిక వైభవాన్ని తరం నుండి తరానికి సగర్వంగా మోసుకురావడానికి ఇక్కడి ప్రాచీన గురుకుల విద్యాలయాలు ప్రధాన కారణం. చిన్న వయసులోనే, అంటే ఎనిమిది నుండి పదేళ్ల ప్రాయంలోనే బాలలను చేర్చుకుని, వారికి సంహితలు, బ్రాహ్మణాలు, ఆరణ్యకాలు, ఉపనిషత్తులతో పాటు స్వరశిక్షణను కఠోరమైన నియమాల మధ్య బోధిస్తారు. ఆధునిక కాలంలో సాంకేతిక విప్లవం వచ్చి, మానవ జీవనశైలి మొత్తం యంత్రమయంగా మారిపోతున్న తరుణంలో కూడా, ఈ వేద అభ్యసన సాధనాలు ప్రాచీన గురుశిష్య పరంపరకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఇక్కడ విద్యను అభ్యసించిన వందలాది మంది విద్యార్థులు నేడు దేశ విదేశాలలో సైతం సనాతన ధర్మ ప్రచారకులుగా, వేదపండితులుగా స్థిరపడటం ఈ మట్టిలోని ఆధ్యాత్మిక శక్తికి నిదర్శనం. తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో ప్రసిద్ధ ఆలయాలు ఉన్నప్పటికీ, ఇంత పెద్ద ఎత్తున సామూహిక వైదిక ఆశీర్వచనాలు నిరంతరాయంగా, ఒక సాంస్కృతిక ఉద్యమంలా సాగే క్షేత్రాలు వేళ్లమీద లెక్కించదగినవి మాత్రమే ఉన్నాయి, అందులో ధర్మపురి ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఇది కేవలం ఒక ఆచార పరిరక్షణ మాత్రమే కాదు, యావత్ భారతదేశపు ప్రాచీన జ్ఞాన సంపదను, వాఙ్మయాన్ని విస్మృతికి గురికాకుండా కాపాడుతున్న సాంస్కృతిక యజ్ఞం.

అయినప్పటికీ, ఇంతటి మహోన్నత వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు మరింత భద్రంగా అందించడానికి ప్రభుత్వం, దేవాదాయ శాఖ, మరియు సమాజం నుండి మరింత క్రియాశీలకమైన మద్దతు అవసరమనేది అక్షరసత్యం. ప్రస్తుతం అందుతున్న ప్రైవేటు బోధనలకు అదనంగా, వేదవిద్యార్థులకు ఉన్నత స్థాయి ఉపకార వేతనాలు, ఆధునిక వసతులతో కూడిన గురుకులాలు, ప్రాచీన తాళపత్ర గ్రంథాల రక్షణ కోసం పరిశోధనా కేంద్రాలు, మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న జిజ్ఞాసువుల కోసం డిజిటల్ వేద గ్రంథాలయాలను ధర్మపురి క్షేత్రంలో ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

వేదధ్వని ఎక్కడైతే నిరంతరం వినిపిస్తుందో, అక్కడ ధర్మం చ్యుతి చెందకుండా వర్ధిల్లుతుందనేది హిందూ సమాజపు అచంచల విశ్వాసం. కాల ప్రవాహంలో ఎన్నో సామ్రాజ్యాలు అంతరించినా, ఎందరో పాలకులు మారినా చెక్కుచెదరని ధర్మపురి వైదిక ఆశీర్వచన సంప్రదాయం ఒక అద్భుత ప్రతీక. ఈ పవిత్ర గోదావరి తీరంలో మారుమోగే వేదఘోషలు కేవలం గత వైభవానికి ఆనవాళ్లు కావు, అవి రాబోయే తరాలకు నైతిక, ఆధ్యాత్మిక మార్గదర్శనం చేసే వెలుగు దివ్వెలు. ఈ అపురూప సాంస్కృతిక వారసత్వాన్ని ఆదరించడం, పరిరక్షించడం మరియు గౌరవించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత, సమాజ హితైషుల కర్తవ్యం.

## ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్..

### క్వింటాల్‌పై 13% ధర పెంపు

(హైదరాబాద్)

ధర తక్కువగా ఉండటంతో కష్టాల్లో ఉన్న దేశవ్యాప్త ఉన్న ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. మార్కెట్‌లో ఉల్లి ధరల స్థిరీకరణ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా, కేంద్ర బఫర్ స్టాక్ సేకరణ కోసం ఉల్లి కొనుగోలు ధరను ఏకంగా 13 శాతం పెంచుతూ శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. తాజా సవరణతో ఉల్లి కనీస కొనుగోలు ధర ఇప్పుడు క్వింటాల్‌కు రూ. 2,125 కు చేరింది.

**ఈ సీజన్‌లో ఇది ఐదో సారి పెంపు..** గతంలో కేంద్ర ప్రభుత్వం క్వింటాల్ ఉల్లికి రూ. 1,875 మద్దతు ధరగా చెల్లించేది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, రైతుల పెట్టుబడి వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ధరకు అదనంగా రూ. 250 పెంచారు. ఈ ప్రస్తుత మార్కెటింగ్ సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం ఉల్లి కొనుగోలు ధరలను పెంచడం ఇది ఐదో సారి కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా రైతుల నుంచి నేరుగా ఈ పెంచిన ధరలకే బఫర్ స్టాక్ సేకరించనున్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహిరంగ మార్కెట్‌లో మధ్యవర్తుల దోపిడీ తగ్గి, ఉల్లి రైతులకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది.



# అంబరాన్నంటిన జువ్వాడి నర్సింగరావు జన్మదిన సంబరాలు..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి తెలంగాణ రాష్ట్ర వేలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం మెట్‌పల్లిహౌహౌమండలం బండలింగాపూర్ గ్రామంలో గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అక్కడ కార్యకర్తలు నాయకులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అక్కడ నుండి నేరుగా మెట్ పల్లి పట్టణ వై కన్వేన్షన్ హాల్ చేరుకొని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను చేపట్టారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వివిధ రకాల నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు మెట్పల్లి పట్టణ వై కన్వెన్షన్ హాల్లో జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం జరుగుతుందని తన జన్మదిన వేడుకలను హైదరాబాద్ లో నిర్వహించేందుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వస్తామంటే హైదరాబాదులో వద్దు నియోజకవర్గంలోనే చేసుకుందామని కార్యకర్తలు నాయకుల అభిప్రాయం మేరకు మెట్పల్లి పట్టణంలో చేపట్టడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ అవసరం ఉన్న అన్న అంటే నేనున్నానంటూ సమస్యల పరిష్కారమే కృషి చేస్తున్న జువ్వాడి నర్సింగరావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మునుముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కోరుట్ల నియోజకవర్గానికి అధిక మొత్తంలో నిధులను మంజూరు చేస్తూ ప్రతి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీల సమస్య శాశ్వత పరిష్కారానికి జువ్వాడి నర్సింగరావు కృషి చేస్తున్నారని ఎందుకు అధిక మొత్తంలో ముఖ్యమంత్రి సహాయనిగా చెక్కులు మంజూరు చేయడమే కాకుండా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీలో కోరుట్ల నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు ఈ సందర్భంగా జన్మదిన వేడుకలకు విచ్చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జువ్వడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రాయలసీమ ఇక కరవు ప్రాంతం కాదు.. ఇండస్ట్రియల్ హబ్

## రాయలసీమ ఉక్కు పరిశ్రమ ప్రారంభంపై ఎమ్మెల్యే పరిటాల సునీత హర్షం



(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి అనంతపురం)

రాయలసీమ అన్నది ఇక కరవు ప్రాంతం కాదని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పారిశ్రామిక హబ్ గా మారుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీలోని గంగంపల్లి గ్రామస్థులకు ఆమె ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో గంగంపల్లి గ్రామస్థులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మొత్తం 40మంది బిసి, మైనారిటీ కుటుంబాల వారికి ఒక్కొక్కరికి 3సెంట్ల ప్రకారం ఇంటి స్థలాల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో చాలా చోట్ల స్థలాల సేకరణ జరిగిందన్నారు. అయితే ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం రావడంతో అవన్నీ నిలిచిపోయాయన్నారు. ఐదేళ్లలో కబుర్లు చెప్పారు తప్ప.. ఎక్కడ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చింది కానీ, ఇళ్లు నిర్మించింది కానీ లేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. చాలా చోట్ల ఈ ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. ప్రస్తుతం గంగంపల్లి గ్రామంలో 40కుటుంబాల వారికి పట్టాలు ఇచ్చామన్నారు. అలాగే సుమారు 4లక్షల రూపాయల వ్యయంతో ఆర్డిటి సంస్థ వారు నూతన గృహాలను నిర్మించేందుకు ముందుకొచ్చారన్నారు. వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ కొందరు గృహాలు నిర్మించుకోలేదన్నారు. అలాంటి వారికి పట్టాలు రద్దయ్యే అవకాశం ఉందని.. వారు ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

**రాయలసీమ రూపురేఖలు మారుతున్నాయి..** అత్యంత వెనుకబడిన రాయలసీమ రూపురేఖలు మార్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మించనున్న రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించడంపై ఆమె తన ఆనందాన్ని పంచుకున్నారు. రాయలసీమలో పంటలు సరిగా పండక, బీడు భూములు కనిపించేవన్నారు. హంద్రీనీవా రాకతో కొంత వరకు పరిస్థితులు మారాయన్నారు. కానీ కొన్ని ప్రాంతాల్లో ఇంకా కరవు ఛాయలు ఉన్నాయన్నారు. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా చొరవ తీసుకుని రాయలసీమలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమల్లో మూడోవంతు రాయలసీమ ప్రాంతాలకే తరలి వస్తున్నాయంటే సీమపై ముఖ్యమంత్రికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. రెండేళ్లలో రాయలసీమకు రూ.4.58 లక్షల కోట్ల పెట్టుబడులు 2.76 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టారన్నారు. రాయలసీమ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష ఉక్కు పరిశ్రమకు జే.ఎస్.డబ్ల్యు సంస్థ పూర్తి గ్రీన్ ఎనర్జీతో మొదటి దశలోనే రూ.4500 కోట్ల పెట్టుబడితో నిర్మాణం జరుపుతోందని.. 2028 నాటికి పూర్తై రాయలసీమ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ముందుకు వెళ్తుందన్నారు. ఐదేళ్లలో రెండుసార్లు కడప ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసిన జగన్.. కనీసం ప్రహరీ గోడ కూడా నిర్మించకుండా.. నేడు అంతా తన గొప్పేనని చెప్పుకుంటున్నారన్నారు. కేవలం పరిశ్రమలకే కాకుండా వ్యవసాయానికి కూడా తగిన ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా మారుస్తున్నారన్నారు. డ్రిప్ ఇరిగేషన్లో రాయలసీమను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. అలాగే సాగునీటి ప్రాజెక్టులను కూడా వేగవంతం చేశారన్నారు. ఈ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని ఎమ్మెల్యే సునీత అన్నారు..

# భారతదేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి కుమారుడిని అభినందించిన శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ సభ్యులు



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

చక్కటి విద్యను అభ్యసించ డం ద్వారా పుష్కలమైన అవకాశాలు ఉంటాయని మరియు సమాజంలో తగిన గుర్తింపు వస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి నివాసంలో వారి కుమారుడు శ్రీ జగ న్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ సభ్యులు నరహరి శనివారం అభినందించారు. భారతదేశంలోని ప్రతిసాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించ డం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాగ్రత మరియు శ్రద్ధతో విజయాలను సొంతం చేసుకోవచ్చని మరి యు ఇతరులకు ఆదర్శంగా ఉండవచ్చని అభిప్రాయ పడ్డారు.

విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లా డుతూ ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన ద్వారా లక్ష్యాలను సులభంగా సాధించ గలుగుతున్నారని వారు అభిప్రాయపడ్డారు. అల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందిన వివిఎన్ఆర్ కుమారుడైన వి. శ్రేయస్ రెడ్డి, జాతీయస్థాయి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను నమోదు చేసి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైన ఐఐఐటి బెంగళూరు – కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఐఐటి బాంబే – కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో శ్రీ జగన్నాథ రథ యాత్ర ఉత్సవ కమిటీ సభ్యులు నరహరి, డాక్టర్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి, కన్న కృష్ణ, డాక్టర్ ఎల్. రాజ భాస్కర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కొమరవెల్లి వెంకటేశం పాల్గొన్నారు.

# 10వ వార్డు ఓటర్లకు ఎస్ ఐ ఆర్ సమగ్ర సవరణ



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణంలో పదవ వార్డులోని 46,వ బూతు ఓటర్లకు ఎస్ ఐ ఆర్. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారని మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు అలాగే ఎంపీ వంశీకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మందమర్రి పట్టణంలో ఓటరుకు సమన్వయంగా అధికారులు ఇచ్చిన పత్రాలను ఎలా ఫామ్ నింపాలో వారు వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఓటర్ కు అర్థమయ్యేలా వివరిస్తూ పత్రాలను అందజేశారు. ఎవరైనా మిస్ అయితే ఆన్లైన్లో ఓటు హక్కు అప్లై చేసుకునే అవకాశం కూడా ఉందని దానిని ఓటు రాని ప్రతి ఒక్క వ్యక్తి నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని వారు వివరించారు. జులై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు అధికారుల వద్దకు వచ్చి వారి సలహాల మేరకు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఎస్ ఐ ఆర్. సమగ్ర సర్వే పైన ఎవరు అపోహలు పెట్టుకోవద్దని ఏమన్నా డౌట్స్ ఉంటే అధికారుల వద్దకు వచ్చి సలహాలు సూచనలు తీసుకోవాల్సిందిగా వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ మహిళా టౌన్ ప్రెసిడెంట్ గద్దం రజిని,ఎండి. శమీమా లక్ష్మి వార్డు సభ్యులు, పలువురు, పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి దిలీప్ రావు విద్యార్థులకు నగదు ప్రోత్సాహం



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లా లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పంతిని యందు శనివారం రోజు ఎర్రబెల్లి దిలీప్ రావు గారు టెన్త్ క్లాస్ లో స్కూల్ ఫస్ట్, సెకండ్ వచ్చినటువంటి విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. వీరిలో కామణి ఐశ్వర్య పాఠశాల మొదటి ర్యాంక్(536), సంపాదించగా విద్యార్థినికి 10,000 రూపాయల నగదు బహుమతి అందించారు అలాగే ద్వితీయ ర్యాంక్(499) పొందిన బొమ్మగాని మనస్విని కి మరియు జన్ను సమత కు నగదు బహుమతి ఇద్దరికీ 6,000/- ఆరు వేల రూపాయల చొప్పున అందించడం జరిగింది. అలాగే మొదటి బహుమతి పొందిన కామణి ఐశ్వర్య కు ఖర్చుల నిమిత్తం ప్రతినెల 1000 రూపాయలు అందిస్తానని ఎర్రబెల్లి దిలీప్ రావు గారు తెలిపారు. అలాగే పాఠశాల క్రీడాకారిణులకు క్రీడా దుస్తులు అందించారు. ఇకమీదట పాఠశాల లో పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించే ప్రతి ఒక్కరికి మరియు ద్వితీయ రాంకు సాధించే వారికి నగదు ప్రోత్సాహం ఇచ్చేందుకు సుముఖత తెలిపారు. ఇట్టి ప్రోత్సాహాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి ఆనందం మరియు పాఠశాల సిబ్బంది ఇంచార్జ్ హెచ్ఎం నిర్మల , చందు మాధురి, సమ్మయ్య, వనజ రాణి, ఉపేంద్ర, స్వాతి, సుధాకర్ ఫిజికల్ డైరెక్టర్ కుండే కిరణ్ హర్షం వ్యక్తం చేశారు ఇది పిల్లలకు గొప్ప ప్రోత్సాహం అందించినందుకు అభినందించారు.

# నిరక్ష్యరాస్యతను రూపు మాపాలి..


## వయోజన విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ. శ్రీనివాస్ రెడ్డి



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి మహిళలు మహిళా సాధికారత వైపు అడుగులేయాలని వయోజన విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ. శ్రీనివాసరెడ్డి అన్నారు. వయోజన విద్యాశాఖ జిల్లా ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల సఖి వారి సహకారంతో వంద రోజుల్లో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న శిక్షకులకు కుట్టు శిక్షణ పరీక్షను శనివారం స్థానిక సి ఈ ఆర్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ. శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం సభా కార్యక్రమాలు ఆయన మాట్లాడుతూ మహిళలు కొట్టు శిక్షణ నైపుణ్యాలను పెంచుకొని పూర్తిస్థాయిలో వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. మహిళలు చదువు నిర్లక్ష్యం చేయరాదని మధ్యలో మానేసిన చదువుకునేందుకు ఓపెన్ 10వ తరగతి ఓపెన్ ఇంటర్ ఓపెన్ డిగ్రీ లు పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని ఆయన కోరారు. చదువుకున్న మహిళలు చదువురాని వారికి స్వచ్ఛందంగా విద్యను నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అనంతరం పరీక్ష పత్రాలను విడుదల చేసారు. వయోజన విద్యాశాఖ నిజామాబాద్ జిల్లా డైరెక్టర్ పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో జిల్లా కలెక్టర్ అధికారుల సహకారంతో ఈ శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు 100 రోజులు విజయవంతంగా నడిచాయని వారు పేర్కొన్నారు. మహిళలను సాధికారత వైపు మళ్లించేందుకు కుట్టు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మహిళల్లో నైపుణ్యాలను పెంపొందించేకునేందుకు శిక్షణ కార్యక్రమాలను వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నామని మంచిర్యాల ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమానికి సఖి క్లబ్ అడ్మినిస్ట్రేటర్, డిఆర్పి బండ శాంకరి, సుమన్ లు అధ్యక్షత వహించగా కుట్టు శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, ఆర్గనైజర్ ఉప్పులేటి నరేష్, శిక్షకురాలు ఉప్పులేటి శారద తదితరులు, పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి వేడుక..



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం తెలంగాణ సాయుధ పోరాట రైతాంగవీరుడు తొలి అమరుడై న దొడ్డి కొమురయ్య గారి 80వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట ప్రధాన రహదారులకు దొడ్డి కొమురయ్య పేరును నామకరణం చేయుటకు ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తానని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారు అన్నారు వరంగల్ జిల్లా కలెక్టరేట్లో వరంగల్ జిల్లా కురుమ సంఘం కన్వీనర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారికి వినతి పత్రం ఇచ్చినారు నిరుపేద సామాన్య కుటుంబంలో పుట్టిన కురుమ కులంనకు సంబంధించిన దొడ్డి కొమురయ్య గారి మరణంతోనే తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమైందని పెత్తందారులు రజాకారులు జమీందారులు పటేల్ల పాలనకు చరమగీతం జరిగిందన్నారు అటువంటి పోరాట యోధుని రూపురేఖలు పోరాట విషయంలో నేటి తరానికి తెలియజేయడానికి ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వపరంగా విగ్రహములను ప్రతిష్టించి కొన్ని రహదాలకు దొడ్డి కొమురయ్య పేరు నామకరణం చేయాలని దొడ్డి కొమురయ్య మరణించి 80 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు ప్రభుత్వాలు విగ్రహములను ప్రతిష్టించడంలో శ్రద్ధచూపలేదని ఇప్పటికైనా తమరు చొరవ చూపి వరంగల్ జిల్లా కేంద్రంలో ని నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ వద్ద గాని ఉర్సుగుట్ట జంక్షన్ వద్ద దొడ్డికొమురయ్య గారి విగ్రహం ప్రతిష్టించి హంటర్ రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి నాయుడు పెట్రోల్ పంప్ వరకు ఉన్న రహదారికి దొడ్డి కొమురయ్య పేరు నామకరణం చేయాలని వరంగల్ జిల్లా కురుమ సంఘం కన్వీనర్ మరుపల్ల రవి కోరినారు అనంతరం వినతి పత్రం జిల్లా కన్వీనర్ మరుపల్ల రవి కురుమ సంఘం నాయకులు కోరె కృష్ణ మండల హరీష్ జినుక రమేష్ మండల నరసింహారాములు నరిగే శ్రీను తదితరులు కలిసి అందజేశారు.

3లో

# ఇంట్లోనే సముద్ర స్నానం







# సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్ఐ శ్రీధర్

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

పట్టణంలోని పలు జ్యువెలరీ దుకాణాల భద్రత వారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును శనివారం రామకృష్ణాపూర్ ఎస్ఐ జె శ్రీధర్ సందర్శించి సీసీ కెమెరాల రికార్డింగ్ దుకాణాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జ్యువెలరీ దుకాణాల యజమానులు నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి 24 గంటలు పని చేసే విధంగా యజమానులు చూసుకోవాలని ఎవరైనా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోకుంటే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే డీవీఆర్ రికార్డింగ్‌ను భద్రపరచాలని,అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు..



గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం

రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలను శనివారం ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోడిగాం రాజు ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంట్లోనే సముద్ర స్నానం



ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా.. సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉప్పు నీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు.

జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పు శాతం) అత్యధికంగా ఉండే ఈ సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవంతంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది. శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది.

శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.

# స్లిమ్‌గా.. స్టైలిష్‌గా..



ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్కస్టైలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా! ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్ బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.



# పీసీవోఎస్ ఉన్న మహిళలు తప్పనిసరిగా పాటించాల్సిన డైట్..

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్).. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మహిళలు ప్రస్తుతం ఈ వ్యాధితో బాధపడుతున్నారు. పీసీవోఎస్ వచ్చిన మహిళల్లో రుతుక్రమం సరిగ్గా ఉండదు. శరీరంలో ఆండ్రోజన్ స్థాయిలు పెరిగిపోతాయి. సంతాన లోపం సమస్య ఏర్పడుతుంది. అధికంగా బరువు పెరుగుతారు. మొటిమలు ఏర్పడుతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మంది మహిళల్లో ఒకరు పీసీవోఎస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్య వచ్చిన వారు కచ్చితంగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పీసీవోఎస్‌ను తగ్గించుకునేందుకు జీవన విధానం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రధానంగా తీసుకునే ఆహారంలో అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది.


ఒత్తిడిని తగ్గించుకోవాలి..: పీసీవోఎస్ ఉన్న మహిళలు శారీరక శ్రమ జరిగేలా చూసుకోవాలి. అలా లేకపోతే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ అయినా చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. అందుకు గాను యోగా, ధ్యానం ఎంతగానో సహాయం చేస్తాయి. పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు గడపడం, పుస్తకాలు చదవడం, మనస్సుకు నచ్చిన సంగీతాన్ని వినడం వల్ల కూడా ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి.

అలాగే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాలి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక రోజుకు తప్పనిసరిగా 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. అలాగే డాక్టర్ సూచన మేరకు ఐనోసిటోల్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి సప్లిమెంట్లను వాడాలి. ఇవి ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూస్తాయి. అలాగే హార్మోన్లు సమతుల్యంలో ఉండేలా చేస్తాయి. నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం పీసీవోఎస్ వచ్చిన మహిళలు అందరికీ కూడా ఒకేలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం ఉండదు. మహిళను బట్టి, ఆమె ఆరోగ్య పరిస్థితులను బట్టి భిన్న రకాల మందులను వాడాల్సి ఉంటుంది.

ఈ ఆహారాలను తినాలి..: సరైన ఆహారం తీసుకుంటూ డైట్ పాటిస్తే షుగర్ లెవల్స్‌ను పెరగకుండా చూసుకోవచ్చు. శరీరంలో వాపులు కూడా తగ్గుతాయి. హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో ఇన్సులిన్ నిరోధకత సహజంగానే చాలా మందిలో అధికంగా ఉంటుంది. అందువల్ల ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను షుగర్ తక్కువగా ఉండే ఆహారాలను, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాలి. తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ ఉండే ఆహారాలను తినాలి. ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్‌ను తినాలి. రీఫైన్ చేయబడిన ఆహారాలను తినడం మానేయాలి. దీంతో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకో వచ్చు. అధిక బరువు తగ్గుతారు. డయాబెటిస్ రాకుండా ఉంటుంది. పీసీవోఎస్ సమస్య నుంచి బయట పడవచ్చు.

ప్రోటీన్లు ముఖ్యం..: ప్రోటీన్లు ఎక్కువగా ఉండే కోడిగుడ్లు, తోఫు, పప్పు దినుసులను, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే అవకాడో, నట్స్, సీడ్స్, ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే పీసీవోఎస్ ఉన్న మహిళలకు మేలు జరుగుతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినడం మానేయాలి. ఖర్జూరాలను తినవచ్చు. పాలకూర, పియర్స్ పండ్లు, నారింజ వంటి వాటిని తింటుండాలి. పాలు, పాల ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇలా ఆహారంలో పలు మార్పులు చేసుకుంటూ రోజూ వ్యాయామం చేస్తూ అన్ని జాగ్రత్తలను పాటించడంతోపాటు డాక్టర్లు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడుతుంటే పీసీవోఎస్ సమస్య నుంచి మహిళలు సులభంగా బయట పడతారు. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

# అన్ని రోగాలకూ ఒకటే ఫార్ములా!



ఉద్యోగ లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు.. సగటు జీవిపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. దీర్ఘకాలంలో నిద్రలేమి, గుండె సంబంధ రోగాలతోపాటు ఇతర అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికే కొవిడ్ మహమ్మారి వల్ల ఊపిరితిత్తులు ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఫలితంగా, చాలామందిని శ్వాస, ఉదర సంబంధ సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఈ సమస్యలన్నిటికీ '4 %- 7 -% 8 బ్రీతింగ్ టెక్నిక్'తో చెక్ పెట్టేయొచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఇలా చేస్తే చాలు..: ఈ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం చాలా సులభం. ముందుగా నాలుగు సెకన్ల పాటు ముక్కు ద్వారా శ్వాసను లోపలికి పీల్చుకోవాలి. ఆ తరువాత ఏడు సెకన్ల పాటు శ్వాసను నిలిపివేయాలి. ఆ తరువాత 8 సెకన్ల పాటు శ్వాసను మెల్లగా బయటికి వదలాలి. ఇలా.. రెండు నుంచి నాలుగు సార్లు రిపీట్ చేస్తే సరిపోతుంది.

ఎన్నో లాభాలు..: 4-7-8 బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ టెక్నిక్‌ను ఫాలో అవ్వడం ద్వారా శ్వాసపై ధ్యాస పెరుగుతుంది. దాంతో, ఆలోచనలు అదుపులో ఉండి.. మానసిక ఒత్తిడి దూరం అవుతుంది. ప్రతిరోజూ ఐదు నిమిషాలపాటు ఈ ఫార్ములాను ఫాలో అయితే.. మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ విషయం.. బ్రెయిన్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైంది. శరీరంలో కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో '4-7-8 ఫార్ములా' సాయపడుతుంది. ఫలితంగా, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిద్రలేమి దూరం అవుతుంది. ఈ ఫార్ములాతో శరీరం పూర్తిగా రిలాక్సయి.. నిద్ర నాణ్యత పెరుగుతుంది. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయని అనేక ఫిజియోలాజికల్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అందులోనూ '4-7-8 ఫార్ములా' హృదయ స్పందనలను కంట్రోల్‌లో ఉంచుతుంది. రక్తపోటును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫలితంగా, హృద్రోగ సమస్యలను దూరం చేస్తుంది. '4-7-8 ఫార్ములా'ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవారిలో ఆక్సిజన్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఊపిరితిత్తులపై భారం తగ్గి.. శ్వాసకోశ సమస్యలూ తగ్గుముఖం పడుతాయి.ఎప్పుడూ ఆందోళనగా ఉంటున్నారా? అయితే, '4-7-8 ఫార్ములా'ను ప్రయత్నించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఎక్సర్‌సైజ్ శ్వాసను నియంత్రించడంతోపాటు ఆందోళన లక్షణాలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

## ఈ ప్రయోజనాల గురించి తెలిస్తే..

# రెడ్ రైస్‌ను తినడం వెంటనే మొదలు పెడతారు..!

దక్షిణ భారతదేశంతోపాటు ఆసియాలోని అనేక దేశాలకు అన్నమే ప్రధాన ఆహారంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే బియ్యంతో అనేక రకాల వంటకాలను కూడా చేసి తింటుంటారు. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా తెల్ల బియ్యం తినకూడదని, బ్రౌన్ రైస్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా మరో రైస్ వెరైటీ కూడా ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అదే రెడ్ రైస్. ఇది మదురు ఎరుపు రంగులో ఉంటుంది. చూసేందుకు అంతగా ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ రైస్‌ను తింటే బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే రెడ్ రైస్‌కు ఆ రంగు వచ్చింది. ఆంథో సయనిన్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బెర్రీ పండ్లతోపాటు ఎరుపు రంగు ఆహారాల్లో అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఆహారం అధికంగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..: ఇతర రైస్ వెరైటీలతో పోలిస్తే రెడ్ రైస్ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. ఈ అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారు



ఈ రైస్‌ను నిరభ్యంతరంగా తినవచ్చు. పైగా ఈ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ రైస్ ఎంతో మేలు చేస్తుంది. రెడ్‌రైస్‌లో అధికంగా ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

వాపులు, నొప్పులు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో అనేక మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ రైస్‌లో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రెడ్ రైస్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మారుస్తుంది. జింక్ కూడా ఈ రైస్‌లో అధికంగానే ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. రెడ్ రైస్‌లో యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రైస్‌ను తింటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా రెడ్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# సామాజిక సమరసత వేదిక పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని వర్ధంతి..



ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్

సామాజిక సమరసత వేదిక జగిత్యాల్ పట్టణ శాఖ ఆధ్వ ర్యంలో స్వామి వివేకానందుని వర్ధంతి కార్యక్రమాన్ని టవర్ సర్కిల్ సమీపంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి శనివారం ఘనంగా శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ కార్యక్రమంలో పట్టణ జిల్లా అధ్యక్షులు బొందుకూరు శ్రీనివాస్, సింహరాశి సూర్యనారాయణ లు మాట్లాడుతూ స్వామి వివేకానందని బోధనలు ఆచర ణీయమైనదని యువత వాటినీ ఆదర్శంగా తీసుకుని జాతి సమైక్యతకు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కరీంనగర్ విభాగ్ సంయోజక్ చిట్ల గంగాధర్, ఇల్లెందుల పురుషోత్తం, చిట్ల రాజ మనోహర్ రెడ్డి, మండ లోజు ఉదయ భాస్కర్, సుద ర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి..

డి సుధాకర్ ప్రత్యక్షహౌసాక్షిహౌమెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణ కురుమ సంఘంహౌవారి ఆధ్వర్యంలోహౌశనివారం తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 80.వ వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ వద్ద గల తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్యహౌహౌవిగ్రహానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పూలమాలవేసి ఘనంగా ఆయనకు నివాళు లర్పించారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తిగా ఆయన త్యాగాలను తెలంగాణ ప్రజలు మరవరని పట్టణ కుల సంఘాలు డిమాండ్ మేరకు ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండి మీద ఏర్పాటు చేయాలని అలాగే కురుమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని వారి డిమాండ్లు తెలిపారని వారి సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోట రమేష్‌హౌహౌఅధ్యక్షులు కోరే




రమేష్. కోట మహేష్ కోట నరసింహులు కోట శ్రావణ్ కోట చిన్న నరసింహులు కోరే మధు సురేష్ రాజేందర్ భూమేష్ కుమార్ నాని రమేష్ మనోజ్ వినయ్ జైపాల్ సంతోష్ ధర్మేందర్ ముద్దుల భాస్కర్ కోరే గంగాధర్ కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వంగవీటి 79వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం



ఎమ్.లక్ష్మీ - ప్రత్యక్ష సాక్షి కూకట్ పల్లి

కె.పి.హెచ్.బి. టెంపుల్ బస్ స్టాప్ దగ్గర నిర్వహించిన ప్రముఖ నాయకుడు వంగవీటి మోహనరంగా 79వ జయంతి వేడుకల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, వంగవీటి మోహనరంగా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడని, ఆయన సేవలు మరియు ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పులి మురళి, యం. భారత్ కుమార్, వల వల నాయుడు, వున్నా రావు, తిరుపతి రావు, రాజేష్ రాయ్, జున్ను సాయి శ్రీనివాస్, పాతూరి గోపి, నర్సింహా నాయీ, వెంకటేశ్వరా, ప్రసాద్ తదితరులు పాల్గున్నారు.

# కొత్తదనం ఎప్పుడూ ఉత్సాహాన్ని అందిస్తుంది

## విద్యార్థులు లక్ష్యం వైపు పయనించేలా చదవాలి : బెస్ట్ రన్నర్ ఫౌండర్ కోలేటి సతీష్

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

కొత్తదనం ఎప్పుడు ఉత్సాహాన్ని అందిస్తుందని బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ ఫౌండర్ కోలేటి సతీష్, పలువురు విశిష్ట అతిధులు పేర్కొన్నారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ మండల కేంద్రంలో బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల పూర్తిగా కలర్లు వెలసిపోయి ఉండడంతో బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ ను సంప్రదించగా రెండు లక్షల పై చిలుకు రూపాయలతో బాలికల పాఠశాలకు పూర్తి స్థాయిలో నూతన రంగులు వేయించి అధునాతనంగా తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు కొత్తదనం ఎప్పుడూ చక్కటిఉత్సాహాన్ని అందిస్తుందని ఆ ఉత్సాహం తో విద్యార్థులు చక్కటి విద్యలో రాణించి ఉజ్వల భవిష్యత్తుకు పాటలు వేసుకోవాలని అన్నారు. బెస్ట్ రన్నర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసుకొని ఆ పాఠశాలలో మౌలిక సదుపాయాలకు కృషి చేయడం చక్కటి గర్వించదగ్గ విషయం అన్నారు. కార్పొరేట్ విద్యాలయాలలోచదువుకునే విద్యార్థులు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణిస్తున్నారని ఇలాంటి ప్రోత్సాహకాలు అందించే వారికి ఎప్పుడు పాఠశాలలు కృతజ్ఞతా భావంతో ఉంటాయని పేర్కొన్నారు. 2011 ప్రారంభమైన బెస్ట్ రన్నర్ వందలాది పాఠశాలలకు సేవలందించడం ఆనందంగా ఉందన్నారు..

సేవ చేయాలనే సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు.



రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించేందుకు దోహద పడతానని పేర్కొన్నారు. ఈ స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో చక్కటి ఉన్నత స్థితిలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఉన్నత విద్యకు సహకారం అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో

ప్రధానోపాధ్యాయులు పి. దివాకర్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ , పంచరామి సర్పంచ్ ఉప్పు లక్ష్మి, కౌన్సిలర్ కందునూరి సమత, కుమార్ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనూష, బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ ఫౌండర్ కోలేటి సతీష్ , అల్లెంకి లింగమూర్తి, అల్లంకి సత్యనారాయణ , హరి ప్రసాద్, పారుపల్లి గుణపతి, రాజశేఖర్, కొమురవెల్లి భాస్కర్ ,పల్ల కిషన్, మంగళారపు సంతోష్, సదానందం, శంకర్, పెగడ చందు, ఆంజనేయులు , కందునూరి కుమార్ , విజయ రావు తో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటు నమోదుపై అవగాహన : కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ



మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మల్హర్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామంలో శనివారం ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమం జరిగింది. ఇందులో సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన యువత కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు కార్డుల్లో తప్పులు ఉంటే బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్ల ద్వారా సరిచేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ ఎడ్ల సరిత, బీఎల్ఏ వేల్పుల మహేందర్, మాజీ ఉపసర్పంచ్ కొండూరి మమత మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కొయ్యూరు నూతన ఎస్ఐని కలిసిన సర్పంచ్ గడ్డం క్రాంతి

మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మలహార్ మండలం కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మహేందర్ కుమార్ ను చిన్నతుండ్ల గ్రామ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి రణదేవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎడ్లపల్లి ఉపసర్పంచ్ వేల్పుల రమేష్, వల్లెంకుంట మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం ప్రేమ్ కుమార్, తడిచెర్ల యూత్ అధ్యక్షులు మేనం శ్రీను నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# యుడైస్ కోడ్ లేకుండా బోగస్ పాఠశాల పెట్టుకుని విచ్చలవిడిగా అడ్మిషన్లు చేస్తూ పాఠశాల నడుపుతున్న రఘు మేడ్జీ పాఠశాలను సీజ్ చేయండి..

(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి అనంతపురం)

ఈ సందర్భంగా ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య ఏఐఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ఉన్న రఘు మేడ్జ్ పాఠశాల యాజమాన్యం వారు కేవలం పాఠశాల ఓపెనింగ్ పర్మిషన్ మాత్రమే వచ్చినప్పటికీ రఘు మేడ్జ్ పాఠశాల యాజమాన్యం వారు ఇష్టానుసారంగా అడ్మిషన్లు చేస్తూ పాఠశాల నడుపుతున్నారు వీళ్లు పూర్తిగా ప్రభుత్వం వ్యతిరేకంగా నడుపుతున్నప్పటికీ బోగస్ పాఠశాలలో నడుపుతున్నారు ఇలా బోగస్ పాఠశాల నడపడం వల్ల విద్యార్థుల యొక్క భవిష్యత్తు తీవ్ర ప్రమాదంలో పడే అవకాశం ఉంది ఉదాహరణకు ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం కేంద్రంలో గత సంవత్సరంలో ఫొనెక్స్ గ్లోబల్ స్కూల్ యుడైస్ కోడ్ లేకుండా బోగస్ పాఠశాల నడిపి అక్కడ ఉన్నటువంటి విద్యార్థులకు ఎంత ఇబ్బందికరమైన వాతావరణం సృష్టించారు మీకు తెలుసు అలాగే ఈ రఘు మేడ్జ్ పాఠశాల వారు కూడా అదే తంతు కొనసాగిస్తున్నారు అదేవిధంగా



వేల రూపాయలకి పాఠ్యపుస్తకాలముతున్నారు తక్షణమే ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ యుడైస్ కోడ్ లేకుండా పాఠశాల నడుపుతున్నటువంటి రఘు మేడ్ స్కూల్ ను వెంటనే సీజ్ చేయాలని విద్యార్థి సంఘాలుగా కోరుచున్నాము లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాము అని తెలియచేశారు,

# మంత్రి నారా లోకేష్‌ని అందుకునే స్థాయిలో నువ్వు లేవు..

## ప్రకాష్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

## 54 మందికి రూ.52 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

## నిద్రలో కూడా ప్రకాష్ రెడ్డికి పరిటాల రవి గుర్తుకొస్తున్నాడన్న సునీత

(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి అనంతపురం)

కారు బాంబు కేసులో 24 మందిని పొట్టన పెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి లాంటివారికి మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడే స్థాయి ఏమాత్రం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన 54 మంది లబ్ధిదారులకు 52 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పేదవారికి ఆరోగ్య విషయంలో ఏ కష్టం వచ్చినా... ఈ ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్య సమస్యలతో చికిత్సలు పొందిన వారికి ఆర్థికంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేస్తున్నట్లు చెప్పారు. గడిచిన రెండేళ్లలో 11.55కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసినట్లు తెలిపారు. అలాగే మంత్రి నారా లోకేష్ ముందుచూపుతో కార్యకర్తలకు చేసిన ఇన్సూరెన్స్ వలన ఇప్పటివరకు ఎంతోమందికి సాయం అందిందన్నారు. అనుకోకుండా వారు చనిపోతే కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల సాయం




అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 2000 కోట్ల రూపాయల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. మనం చేస్తున్న పనుల గురించి ప్రతి ఒక్కరు చర్చించుకునేలా నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అంతకుముందు ఎమ్మెల్యే సునీత తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను ఓపికగా విన్నారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించారు. మరికొన్నింటికి నిర్దేశిత సమయంలో పరిష్కారం అయ్యేలా చేస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ, విద్యుత్ సమస్యల పరిష్కారం విషయంలో అధికారులు ప్రత్యేకంగా చొరవ చూపాలని ఆదేశించారు. ప్రజలను పదేపదే కార్యాలయాలు చుట్టూ తిప్పించుకోవద్దని సూచించారు.

# జి.లింగయ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాత్రికేయునికి ఆర్థిక సాయం చేసిన క్లబ్ అధ్యక్షులు జి. చందర్

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి. చందర్ ఆధ్వర్యంలో స్వర్గీయ జి. లింగయ్య అసిస్టెంట్ ప్రొఫెసర్, స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో తోటి పాత్రికేయుడు పల్లె సమ్మయ్యకు 6,500, రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నాతోటి పాత్రికేయులందరు నా కుటుంబ సభ్యులని వారి సంక్షేమానికి వారి అభివృద్ధికి ఎప్పుడు అండగా ఉంటానని వారికి ఏ కష్టమొచ్చిన తోడుంటానని మా అన్న జి. లింగయ్య అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్కులు, ఇతర సామాగ్రి అందజేయడం జరిగిందని ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు బీద ప్రజలకు తోటి పాత్రికేయులకు



జి.లింగయ్య స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో సీమంతం.. అన్నప్రసన కార్యక్రమం..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని 14వ వార్డు న్యూ బోయవాడ అంగన్వాడి కేంద్రంలో శనివారం సీమంతం అన్నప్రసన మరియు టి హెచ్ ఆర్ డిస్ట్రిబ్యూషన్‌హౌహౌకార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 14 వార్డు కౌన్సిలర్ ధోనికెల శిరీష నవీన్ పాల్గొని వారు మాట్లాడుతూ గర్భిణీలకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది..

ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించి బా లా మృతం ఉపయోగాలు తెలియజేశారు 7 నెలలు నిండిన పిల్లలకు బాలమృతం కోడిగుడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ ధోనికెలశిరీష నవీన్ అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ అంగన్వాడీ టీచర్ రజినివార్డు ఎం ఎల్ హెపిహౌహౌమేడం చంద్రకళ ఏఎన్ఎం ఆశా వర్కర్‌హౌహౌసభ్యులువార్డు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# చెత్తలో పోయిన బంగారు ఉంగరాన్ని అంగడి జలకి వెతికి ఇచ్చిన మున్సిపల్ కార్మికులు..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని నాలుగో వార్డ్ లో నివాసం ఉంటున్న అంగడి జల శనివారం మున్సిపల్ ఆటోకు చెత్త వేసిన దానిలో ఉంగరం చూడకుండా చెత్తలో వేయడం జరిగింది ఇంటిలో వెతికిన దొరకకపోవట వలన అవార్డు ఆటో డ్రైవర్ అయినా కంపెల్లి రమేష్ ను సంప్రదించగాహౌహౌడంపింగ్ యార్డ్ లో వెతికి ఉంగరం దొరికినందున అంగడి జల కి ఇవ్వడం జరిగింది పలువురు అతనికి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ అనిల్ ముజీబ్ ఉల్లెందుల శ్రీను లంక సంజీవ్ తదితరులు పాల్గొన్నారు



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com